

# సుఖస్వప్నం

తల్లావఝ్ఝల పతంజలి

మీసాలమీద స్వేద బిందువుల్ని అరచేయి వెనకభాగంతో తుడుచు కుంటూ, లావాలాటి కాఫీ వెళ్ళగక్కిన మొదటి గుక్క తాలూకు ఆవిరితోపాటు అన్నాడు రాజారావు: 'మా ఆవిడకి ఒంట్లో నలతగా ఉందోయ్'. అందంగా లోపలి కడుగు పెడుతున్న టైపిస్టు అమ్మాయిని చూస్తున్న మురళి ధ్యాన భంగం కలగ్గానే రావుని చూస్తూ అడిగాడు! 'ఆ? ఏమన్నావు? ... అవునూ. మీరివాళ ...?' 'దానికి ఆరోగ్యం బాగా లేదు' కాఫీ కప్పు మీదుగా

ఏదో దిగులుగా చూస్తూ మళ్ళీ అన్నాడు రావు.

"అదా సంగతి. నేనే అడుగుదా మనుకుంటున్నాను; ఎప్పుడూ లేంది మధ్యాహ్నం కాఫీకి కాంటీన్‌కి వచ్చా వేవిటని."

"తప్పలేదు గురువుగారూ! తిండానికి రోజూలాగ ఏదో చేస్తా నందిగానీ ఒంట్లో సరిగా లేకపోతే నేనే, ఎందుకు వద్దన్నాను."

"ఏమో రావుజీ టిఫిను లేకపోతే మీకెలా ఉందోగానీ నాకు మాత్రం బాధగా ఉంది. హాయిగా వేడిచ్చిన కాఫీ తాగి మీ దగ్గిరికొచ్చి రోజూ కొంచెం గతికేవాణ్ణి గదా" నవ్వుతూ అన్నాడు మురళీధరం. సమాధానం ప్రత్యామ్నాయంగా ఓ చిన్న నవ్వు నవ్వి ఊరుకున్నాడు రాజారావు

"అవును. పోనీ ఏ డాక్టరుకో చూపించలేకపోయారా ? లేకపోతే పెద్ద అదేం లేదా ?"

"లేదనుకోండి, నేనెంత చెప్పినా వినిపించుకోదు. కాస్త నలతగా ఉంటే ఎప్పుడూ తనదగ్గిరే కూచో మంటుంది. అయినా ఇటువంటివి మాకు తప్పవు లెండి."

*మురళి వేపుచూసి జేబులో సిగరెట్* పెట్టెకోసం గాలంవేస్తూ మెల్లిగా స్వగతంలా చెప్పుకున్నాడు రావు.

"కొంపదీసి ... నెలలా ? దాచ *కండి గురువుగారూ, దగ్గూ, ప్రేమా,* ఇదీ దాచినా దాగవు." ఒక్కసారి సిగరెట్ వెలిగించబోయి, మురళి మొహంలోకి చూచాడు రాజారావు.

అగ్గిపుల్ల అవతలకి విసిరేస్తూ నవ్వి "ఊఁ" అన్నాడతను. మురళి కుర్చీలోంచి గెంతినంతపనై ప్రపంచమంతా రాజారావు భార్యకి నెలలు నిండాయని అరవడానికి ఉద్యుక్తుడైనట్టు కనిపించాడు. మొదట ఆశ్చర్యార్థకంగా 'అ' అన్నాడు; ఎంత పని చేశావయ్యా అన్నట్టు నవ్వాడు: తరవాత ఏం చెయ్యాలో తోచక 'అన్నన్నా' 'అనేశాడు.

"ఇన్నాళ్ళూ పార్టీ ఇమ్మంటామని భయపడి దాచారన్నమాట. చిక్కారు లెండి మాస్టారూ. మన వెంకటేశానికీ, ప్రభాకరానికీ కూడా ప్రత్యేకంగా చెప్పి మీ మీదికి ఉసికొల్పకపోతే నా పేరు మురళి కాదు–ఏదీ సిగరెట్టిలా పారెయ్యండి. అమ్మ గురువుగారూ; చెప్పరేం మరీ ?"

రాజారావు మొహంలో పరుచుకుంటున్న భావాలకి భాష్యం చెప్పడం కొంచెం కష్టం. మొత్తానికి దళసరిగా నల్లగా ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు (చిన్నది) అంత ఉన్న అతని పెదవుల మధ్య చిక్కడి ఎక్కడో చిరునవ్వు మాత్రం తొంగి చూస్తోంది. సిగరెట్ కాలుస్తూ మురళికూడా రావు భార్య గర్భం *గురించి ఎక్కువగా మాట్లాడలేదు.* ఇష్టంలేక, కాదు; కూడదనికాద ఎందుకో మనసొప్పక ! అతని వసులో ఎందుకో కమలకి నెలలు నిండ*యనగానే పరకాయించి* రాజారావుని చూడా లనిపించింది. సిగరెట్టు వెలిగిస్తూ చూశాడు కూడాను. తన ముందు కుర్చీలో కొంచెం నల్లగా దరి

దావు మూడు పదులు పైబడుతున్న సజీవ పురుషత్వం; తద్వారా భార్య... ఏం పెద్ద ఆశ్చర్యంలేదు నిజానికి, కానీ మురళికి మాత్రం మళ్ళీ మాట్లాడాలని పించలేదు. కమల గర్భం గురించే కాదు, దేనిగురించి కూడా.

రాజారావు వేపు మళ్ళీ చూశా డతను. సిగరెట్టు పీలుస్తూ రావు అన్నాడు :

"రేపు డాక్టరు దగ్గరికి వెళ్ళ మన్నాను. వెళ్ళదుట. నేనుకూడా ఆ లేడీ డాక్టరు దగ్గరికి రావాలట. ఎలాగ? అదీగాక ఆదివారం కాబట్టి, నేను ఖాళీ కాబట్టి డాక్టరు దగ్గరి కెందుకు, రోజల్లా కబుర్లు చెప్తూ కూచోవాలిట. ఆదివారంకూడా తన దగ్గరుండకపోతే రెండు రోజులు మాట్లాడనని బెదిరించింది."

ఓ రోజల్లా రా జా రా వు లాం టి వ్యక్తితో గడపాలని తాపత్రయపడే ఆ స్త్రీని ఊహించుకుంటూ నిశ్శబ్దంగా ఉండిపోయాడు మురళి. మరో రెండు నిముషాల తరువాత మురళి కక్కడే ఓ సి గ రె ట్టు ఇ చ్చి వదిలేసి గున్న ఏనుగులా ప్రయాసపడుతూ కాంటీన్ బయటికి దొర్లాడు రావు.

♦ ♦ ♦

వాలుకుర్చీ వెనక్కి వాల్చి, టీపాయి మీద విశ్రాంతి తీసుకుంటున్న కాళ్లని మరింత జాపి ప్రభాకరం మాటకోసం ఎదురుచూశాడు మురళి; వారంరోజుల క్రితం కాఫీ తాగుతూ మురళి చెవులో రావుఊదిన బ్రహ్మరహస్యం ప్రభాకరా నికి చెప్పగానే నిజానికి అతనుకూడా ఛ! నిజం? అన్నట్టు చూశాడు. మ ఉన్నట్టుండి ప్రభాకరం అన్నాడు.

"అయినా ఓ మగవాడి పెళ్ళాని నెలలునిండితే మన కెందుకురా బాధ అందులో అసంభవం, అ వ మా న ఏముంది ?"

"నీ మొహం, అసంభవం కాద రాజారావుని చూచికూడా నువ్ నిజంగా అంటున్నావా ?"

కొన్ని క్షణాల వరకూ రాజారా రూపాన్ని గుర్తు తెచ్చుకుంటున్నట్లు నిశ్శబ్దంగా ఉండిపోయాడు ప్రభాకర "ఏమో ఆమెకి అతడంటే ఇష్టమే మె దాందేముంది ?" అన్నాడతను.

రాజారావు ఓ ఇద్దరు మిత్రు ఆదివారంలో కొన్ని గంటలు వృథా చెడగొట్టడానికి ప్ర త్యే క ం గా పాపమూ చెయ్యలేదు. సుమా సంవత్సరం క్రితం బదిలీఅయి హైద్ర బాదు వచ్చినప్పటినుంచి ము ర ప్రభాకరం తప్ప రాజారావుకి జం నగరాల్లోఅప్తులెవ్వరూలేరు. ఎందుకనా రాజారావు అదోలాఉంటాడు. వి రంగావుంటాడు(అనేకంటే) తెపుచే సుమిత్ర ఓరోజుమురళితోఅన్నమాట ఉదహరిస్తే మొహమాటం లేకుండ పోతుంది. కనుక-ప్రపంచంలో కొ వికారమైన రూపాలని ఓ మానవుడి చెయ్యాలని ఓ రోజు దేవుడికిదుర్బు (శాంతం పాపం) పుట్టిందట. వెంట ఓ పొ డు గా టి అసహ్యంగావుం ముక్కూ, ఓ జత మెల్లకళ్ళూ, అర బోదె అర్ధభాగాల్లాంటి రెండుకాళు చతుర్దశ భువనాలూ సుఖంగా దాకో

గల బొజ్జా, ఆ తరువాత దేవుడికి కొంచెం మొహమాట మేసిందట. అందుకని శరీరానికి కొంచెం నల్లరంగు తగిలించినా, జుట్టు మాత్రం తెల్లచేశాడు. ఈ మగప్రాణి దైవసంకల్పంవల్ల తూర్పుగోదావరి జిల్లాలో ఓ ఊళ్లోపడి కాలంతో పాటు పెరిగి ఆంధ్ర రాజధానికి బదిలీమీద వచ్చిందట; రాజారావుగా వచ్చి (వచ్చేనులో) తన పక్క సీటులో కూర్చుందట. అదాటున కళ్ళు పక్కకు తిప్పితే కొంచెం బెదురుగా ఉంటుందట. "ఎలాగండీ?" అంది సుమిత్ర. "ఏం, మనిషిలా ఉంటాడు గానీ మంచివాడే నాకు రోజూ మధ్యాహ్నం ఇంత పిండి ప్రదానం చేస్తాడు: వాళ్ళావిడ బాగా వండుతుంది" అన్నాడు మురళి.

"ఆ? రావుగారికి...!"

"ఆహా, అయింది."

"నిజం?"

తరవాత ఓ రెండు నిముషాలు తోటి స్త్రీ జీవితం మీద సానుభూతి సూచకంగా మౌనంగా ఉండి పోయింది సుమిత్ర.

ఇది మొదటి రెండు నెలల్లో జరిగింది. తరవాత ఓరోజు ఏదో ఇంగ్లీషు సినిమాచూసి బయటపడిన సుమిత్రకి రిక్షా ఎక్కబోతూ ఎదురుగా రావు కనిపించాడు. చటుక్కున పలకరించి ఒంటరిగా వచ్చారేమిటని నిలేసిందామె. రావు గుటకలు మింగి 'అది' ఎక్కువ చదువుకోలేదు. కాబట్టి ఇంగ్లీషు సినిమాలు అర్థంకావు. గనుక తను ఒంటిగా కన్పించక తప్పలేదన్నాడు.

"ఆహా. సరేలెండి. మీ మిసెస్‌కి ప్రయివేటు చెప్పి, మీ మీదకి యుద్ధానికి పంపుతాను చూస్తూండండి. రేపే మీ ఇంటికి వస్తున్నాను" నవ్వి, వెనక్కి తిరిగింది సుమిత్ర. భయంగా, దిగులుగా సుమిత్ర (నగంకనబడే) వీపు వేపు చూస్తూండిపోయాడు రాజారావు.

ఉన్నట్టుండి మురళి అన్నాడు ఒకరోజు: "గురువుగారూ ఆఫీసయిపోగానే రూము కెళ్ళి నేనూ, వాడూ మీ ఇంటి కొస్తున్నాం. మీరు తయారుగా ఉంటే సినిమాకి వెళ్ళబోతున్నాం. మీ ఆవిడని పర్మిషన్ కోసం ఎలాగో బతిమాలుకోండి". నేరేడు చెట్టుకింద నుంచున్న రాజారావు కాళ్ళకింద భూమి ఎలాగుందోనని ఓ సారి చూసుకొని, ఏమనాలో తోచక, కొన్ని క్షణాల తరవాత ఇబ్బందిగా అనవసరంగా నవ్వాడు.

"అదేం కుదరదు, మీరు రాక తప్పదు; ఇంటికొచ్చి మిమ్మల్ని లాక్కెడతాను; మీ ఇష్టం."

"ఈ సారికి వదిలెయ్యవయ్యా. ఒచ్చేవారం తప్పదు. నేనే తీసికెడతాను, మీరు వద్దన్నా సరే".

చకచక అడుగులు వెయ్యడానికి, ప్రయత్నిస్తూ నిష్క్రమించాడు రావు. మురళి నీళ్ళు కారిపోయాడు. అతను వెయ్యదలచుకున్న ఆఖరి ఎత్తు అది. ఎందుకూ కొరగాకుండా పోయింది. తద్వారా, ప్రతి పరాజయం అతనిలో

సౌభాగ్యాన్ని ఇనుమడింప చేసింది" చెప్పగానే ప్రభాకరం నవ్వి ఊరుకున్నాడు.

"నీకు తెలియదురా. రాజారావుతో కాపరం చెయ్యగల దమ్ములున్న ఆ స్త్రీని చూడాలని కోరిగ్గా ఉంది. అయినా ఎందుకంత పట్టుదల ? ఒక్కసారేనా "ఇంటికి" రమ్మనడేరా ? పోనీ నేనే వస్తానంటే తప్పించుకుంటున్నాడు."

ఇది బావుంది. ఆయన భార్యని చూడాలని నీకెందుకురా ఇంత దుగ్ధ ?"

"ఓ రోజు ఏవన్నాడో తెలుసా ? ఆఫీసు వదలగానే ఎందుకయ్యా ఆ పరుగన్నాను, అయిదున్నరకల్లా ఇంట్లో లేకపోతే ఎదురుచూస్తూ నుంచుంటుందిట. అలిగి మాట్లాడదట. రాత్రి పన్నెండయినా అలాగే విరహోత్కంఠంలా గుమ్మానికి వేలాడుతుందిట. గంటసేపు బుజ్జగిస్తే, అప్పుడతగాడికొక్కడికే అన్నం వడ్డించి దూరంగా నుంచుంటుందిట. మరో అరగంట మళ్ళీ దగ్గరికి తీసుకుని లాలించి మరి జన్మలో ఎప్పుడూ ఆలస్యంగా రానని ప్రమాణం చేసి మొదటి రెండు ముద్దలూ తినిపించిన తరువాతగానీ శాంతించదట. నవరసభరితంగా లేదురా ? రావు లేకపోతే ప్రపంచం అంతా ఆమెకి ఖాళీగా కనిపిస్తుందట.

"భారతదేశంలో వందలాది భార్యాశీలలాగే, వింతేముందిరా ? శారద నీ కళ్ళముందే అలిగి కాఫీ, నీకిచ్చి నాకు లేదనడంలే ?" మరో సిగరెట్టు వెలిగిస్తూ అన్నాడు ప్రభాకరం.

"నువ్వు సరేలేరా, కానీ రావు ... వాళ్ళిద్దరి అనురాగం ఆధారంగా చెప్పిన సంఘటనలు వింటే నీకు మతిపోతుంది."

* * *

మ్యాట్నీ వదిలారు.

ప్రభాకరం, మురళి, శారదా బయటికొచ్చి తరువాత కార్యక్రమం చర్చించడానికి నుంచున్నారు.

"చిరాగ్గా వుంది. ఇంటికి వెళ్ళిపోదాం అండీ. మీరు కూడా రండి" అంది ప్రభాకరం ధర్మపత్ని.

"అయితే ఓ పనిచేద్దాం. తీరిగ్గా నడుచుకుంటూ వెళ్దాం. ఏరా ?"

మీ యిష్టం—మీ ఆవిడ యిష్టం."

సినిమా గురించి మాట్లాడుతూ



ముగ్గురూ నడక ప్రారంభించారు. మాట్లాడుతూనే ఉన్నట్టుండి మురళి అడిగాడు :

"ఒరేయ్, రావు సినిమాలో కనిపించాడా ?"

"మళ్ళీ మొదలుపెట్టావా ? రావాలనేముందిరా ? నడునడు."

మరో పది నిముషాలు నడచిన తరువాత రోడ్డుమీద ఆగిపోతూ అన్నాడు మురళి. "ఇక్కణ్నుంచి పది అడుగుల్లో రావు ఇల్లు చేరుకుంటాం. పదరా వెంటనే వచ్చేద్దాం".

"నీకేవేనా మతి ఉందిరా? అతనేవన్నా పిలిచాడా, పెట్టాడా? నీకెందుకురా ఇంత సరదా. పైగా శారద కూడా ఉంది. ముగ్గురం జొరబడితే బాగుండదు". "ఒరేయ్, ఒరేయ్, ప్లీజ్ ఒకసారి గుమ్మంలోంచి కేకేసి వచ్చేద్దాం." శారదని పది నిముషాలు బ్రతిమాలి, దారి పొడుగునా రావు వివరాలు చెపుతూ నడిచి, ఓవీధి చివర ఆగిపోయాడు మురళి. దుమ్ములేపుకుంటూ బెచ్చాలు ఆడుకునే ఇద్దరు పిల్లల్ని సంజ్ఞచేసి పిలిచి రావు ఇంటి గుర్తులడిగాడు ప్రభాకరం.

"ఇల్లుకూడా తెలియదన్నమాట" వ్యంగ్యంగా విసిరింది శారద.

కాదండీ. ఇక్కడని తెలుసు. సరిగ్గా ఇల్లు తెలియదు. ఎప్పుడేనా రానిస్తేగా రావు. రూప గుణవిశేషాలు తెలుగు కలిపిన హిందీ ఉర్దూలో చెప్పిన తరువాత నవ్వాపుకుంటూ వేలుపెట్టి ఓ ఇంటివేపు చూపించాడా బెచ్చాలాడే బచ్చా.

ఔత్సక్యం పతాకస్థాయిచేరుకోగా పది అంగల్లో ఇంటిముందు ఉరికిన మురళికి తాళం వేలాడుతూ కనిపించింది. రావు, భార్యా ఇంట్లోలేరు. నీరుకారిపోతూ ప్రభాకరంవేపు చూశాడతడు.

"పెళ్ళాంతో ఇంతచిన్న ఇంట్లో ఎలా ఉంటున్నాడో చూశావా ?"

శారదతో అంటున్నాడు ప్రభాకరం.

"ఉండరా, కనుక్కుంటాను."

సమాధానంకోసం ఎదురు చూడకుండా పక్కింటివేపు నడిచాడు మురళి. ఖాళీబిందె చేత్తో ఊపుకుంటూ బయటికడుగుపెడుతున్న వృద్ధనారి అలాగే ఆగిపోయింది.

"ఎవరు గావాలి ?"

శారదవేపు చూస్తూ అడిగిందామె.

సాధ్యమైనంత నమ్రతతో గొంతులోనూ, మొఖంమీదా తెచ్చుకుంటూ మురళీయే అడిగాడు.

"పక్క వాటాలో రాజా రావుగారనీ ..."

ఆ"అ– ఉదయవే బిడ్డ యెటో యెళ్ళాడు గందా? రాలేదే."

"ఉదయవా? మరి ఆడవాళ్ళు కూడా ..."

పెద్దగా నవ్విందామె.

బిడ్డ "ఒండుకుంటుడు, పాదీయే గాలేదే! జరగబోతాదని నిన్ననే జెప్పాడే."

★